క్లుప్తంగా

సింహవల్లీ తాయారుకు లక్ష కుంకుమార్చన



లక్ష కుంకుమార్చనలో అర్చకులు

సింహాచలం: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో వేంజేసిన సింహవల్లీ తాయారు అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజ విశేషంగా జరిగింది. సింహవల్లీ తాయారు, చతుర్భుజ తాయారు అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో వేదికపై కొలువుంచి, ఉదయం 7 నుంచి 9 వరకు శాస్త్రోక్తంగా పూజించారు. లక్ష నామాలతో అమ్మవార్లకు కుంకుమపూజ జరిపారు. విశేష హారతులిచ్చారు. పూజలో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రాలు, కుంకుమ ప్రసాదం అందించారు. సాయంత్రం అమ్మవారికి ఆలయ బేడామండపంలో తిరువీధిని పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం సహస్రనామార్చన జరిపారు.

కళ్లెదుట మృత్యువు.. పరిమళించిన దాతృత్వం

- కొద్దిరోజుల్లో మరణిస్తానని తెలిసి నేత్రదానం



శివాజీ(ఫైల్)

పెందుర్తి: అతని దాతృత్వం ముందు మృత్యువు చిన్నబోయింది. కళ్లెదుటే మరణం కనిపిస్తున్నా అతని మనసు మాత్రం మరో ఇద్దరికి వెలుగుని చ్చేందుకే పరితపించింది. కుటుంబ సభ్యులకు జాగ్రత్తలు చెబుతూనే తాను మరణించిన వెంటనే కళ్లను దానం చేయాలని సూచించారు. పెందుర్తిలో నివాసం ఉంటున్న మద్దాల శివాజీ(65) అనారోగ్యానికి గురయ్యారు. కొద్ది రోజులుగా శరీరం చికిత్సకు సహకరించకపోవడంతో తన మరణం తప్పని సరని మానసికంగా సిద్ధమయ్యారు. దీంతో పది రోజులుగా 'నేను చనిపోయాక నా కళ్ల దానం ఇవ్వండి.. సాయి హెల్పింగ్ హ్యాండ్స్ శ్రీనుకు కబురు పెట్టండి' అంటూ నిత్యం కుమార్తెలు రమ్య, దీపిక, భార్య అచ్యుతాంబకు సూచించేవారు. శుక్రవారం ఉదయం శివాజీ కన్నుమూశారు. తండ్రి చివరి కోరిక మేరకు కుమార్తెలు పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు దాడి శ్రీనివాస్‌కు సమాచారం ఇచ్చి తండ్రి నేత్రాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. మోహిషిన్ నేత్రనిధి ప్రతినిధులు శివాజీ నేత్రాలను సేకరించి సురక్షితంగా ఐ బ్యాంక్‌కు తరలించారు.

శ్రావణలక్ష్మీ నమోస్తుతే

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు



పసుపు కొమ్ముల అలంకరణ



సాధుమఠం సంతోషిమాత

పెందుర్తి: పవిత్ర శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా నియోజకవర్గంలోని అమ్మవార్ల ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చినముషిడివాడ దరి అలివేలు మంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పసుపు–కుంకుమలు, పాలు, పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమ పూజలు జరిపారు. లక్ష్మీ, విష్ణు సహస్రనామార్చనలు చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

- ఎస్‌ఆర్ పురంలో కొలువుదీరిన కనకదుర్గమ్మ పసుపు కొమ్ములతో ప్రత్యేక అవతారంలో దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమ పూజలు చేశారు. ఆలయ ధర్మకర్త కాయిత ఎర్రిబాబు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ చేపట్టారు.
- సుజాతనగర్‌లోని అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని కనకదుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు జరిపారు. ఆలయ ధర్మకర్త వాకా చంద్రశేఖర్‌రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
- శ్రమశక్తినగర్‌లోని పంచముఖ గాయత్రి మాత ఆలయంలో కుంకుమ పూజలు చేశారు.
- సాధూమఠం సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణశర్మ, ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు, హోమాలు జరిగాయి.
- పెందుర్తి కన్యకా పరమేశ్వరి, మహాకామేశ్వరీ ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున సామూహిక కుంకుమ పూజలు జరిపారు.

పారిశుధ్య కార్మికులకు వితరణ



దుస్తులు అందిస్తున్న సోమరాజు, విజయలక్ష్మి

పెందుర్తి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సౌభాగ్యరాయపురం(ఎస్‌ఆర్ పురం) పంచాయతీలోని పారిశుధ్య కార్మికులకు ఉపసర్పంచ్ అల్లూరి గణపతి సోమరాజు దుస్తులు సమకూర్చారు. గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దూది విజయలక్ష్మి, స్థానిక నాయకుడు దూది వెంకరమణ, కాయిత ఎర్రిబాబు చేతుల మీదుగా దుస్తులు, నగదు, మిఠాయిలు అందించారు.

మురిసిన మువ్వన్నెల పతాక

- ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన జాతీయ జెండా



పెందుర్తి మండల పరిషత్ జెండా వందనంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల, ఎంపీపీ నాగమణి



చినముషిడివాడలో కార్పొరేటర్ వసంత..



పాలిటెక్నిక్ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్



జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత శరగడం చినఅప్పలనాయుడు



పరవాడ మండల పరిషత్ కార్యాలయంలో..



పరవాడ ఫార్మాసిటీలో..



మహాత్మా జ్యోతీబాపూలే బీసీ పాఠశాలలో మల్లకంబపై ఆకట్టుకున్న విద్యార్థుల విన్యాసాలు

పెందుర్తి: ఊరూ వాడా మువ్వన్నెల పతాక మురిసింది. చిన్నాపెద్దా తేడా లేకుండా భారత జాతీయ పతాకానికి వందనం చేశారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.

- పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో స్వేచ్ఛావాయువులు పీల్చుతున్నామన్నారు. ఎంపీపీ మధుపాడ నాగమణి, మండల పరిషత్ ఏవో వెంకట్రావు పాల్గొన్నారు.
- చినముషిడివాడలోని డిజైర్ టు డిజైనింగ్ ఇంజినీర్స్ సంస్థ అధినేత శానాపతి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. 30యూనిట్లు సేకరించారు.
- సరిపల్లిలోని అక్షర భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్లో ట్రస్ట్ వ్యవస్థాపకుడు నెల్లూరు ప్రసాద్(జేసీబీ) గతేడాది టెన్త్‌లో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఐ.శ్రీవేద, ఇ.సౌజన్య, ఆర్.గ్రీష్మ, ఆకుల వర్షిని, అవగడ్డ ప్రవళికకు, సరిపల్లి పాఠశాలలో ప్రతిభ కనబరిచి జి.రేష్మ, సీహెచ్ కావ్య, జి.హంసప్రియ, సీహెచ్ గుణవర్ధన్, జి.గ్రీష్మ, జి.ఉదయ్, ఒ.నరేంద్రకు నగదు బహుమతులు అందించారు.
- పెందుర్తి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇంటు వెంకట అప్పారావు జెండా ఆవిష్కరించారు. డీటీ జి.కిషోర్, సర్వేయర్ రామ్మూరి పాల్గొన్నారు.
- జీవీఎంసీ 95వ వార్డు గొల్లవిల్లివానిపాలెం, పాపయ్యరాజుపాలెం, లక్ష్మీపురం, పురుషోత్తపురం, పార్లుపాలెం, చీమలాపల్లి, వరలక్ష్మీనగర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని జెండా వందనం సమర్పించారు.
- నరవలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్చ్ ఫాస్ట్ చేశారు.
- పినగాడిలో సర్పంచ్ బయిలపూడి వెంకటలక్ష్మి జెండా వందనం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయిలపూడి భగవాన్ జయరామ్, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి పాల్గొన్నారు.
- సుజాతనగర్ రవీంద్రభారతి స్కూల్లో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు అబ్దుల్ ఖాన్ జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఆర్.స్వరూప, జోనల్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేష్, డీజీఎం కె.రమ్య పాల్గొన్నారు.
- స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో వైఎస్సార్‌సీపీ నేత శరగడం చినఅప్పలనాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. ముందుగా పెందుర్తి బీఆర్‌టీఎస్ రహదారిపై 79 మీటర్ల జాతీయ జెండాను విద్యార్థులు ఊరేగించారు. కరస్పాండెంట్ థియోఫిలాస్, ప్రిన్సిపాల్ ఫ్లోరా పాల్గొన్నారు.
- భాష్యం పాఠశాలలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రిన్సిపాల్ జీవీ దీపిక, హెచ్‌ఎం టెన్సీ పాల్గొన్నారు.
- స్థానిక శాఖా గ్రంథాలయ ఆవరణలో గ్రంథాలయాధికారి బి.చంద్రకళ ఆధ్వర్యంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి పరమేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వేగి దివాకర్ బహుమతులు అందించారు.
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ కె.వి.సతీష్‌కుమార్ జెండా వందనం సమర్పించారు. ముందుగా పేరేడ్ చేశారు. ఎస్‌ఐలు భాస్కరరావు, దేముడుబాబు, స్వామినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.
- చినముషిడివాడ జెడ్పీ హైస్కూల్, పోర్టు పింఛన్‌దారుల కార్యాలయంలో కార్పొరేటర్ శానాపతి వసంత శంకర్రావు జెండా వందనం చేశారు.
- పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ జెండా వందనం చేశారు.
- రాంపురం జెడ్పీ హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

సింహాచలం: అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ భవనం ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు బంటుబిల్లి మహేష్, డైరెక్టర్లు ఆకుల నాగరాజు, మజ్జి ధర్మరాజు, బోర ప్రసాద్, కార్యదర్శి మీసాల శివ, ఉద్యోగులు పాల్గొన్నారు.

- మహాత్మా జ్యోతీబాపూలే ఏపీ బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమామోహిని ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ పతాకంతో చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
- అడవివరం గ్రామీణ ఆరోగ్యకేంద్రంలో ఆస్పత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో హిందుస్థాన్ షిప్‌యార్డు చీఫ్ జనరల్ మేనేజర్ డి.శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పరవాడ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో రమేష్ నాయుడు, సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కోన రామారావు, కనకారావు, రామునాయుడు పాల్గొన్నారు.

- పరవాడ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఆర్.మల్లికార్జునరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎస్‌ఐలు మహాలక్ష్మి, ప్రసాద్, కృష్ణారావు, విజయకుమారి, ఏఎస్‌ఐ త్రినాథ్, వర్మ పాల్గొన్నారు.
- వాడచీపురుపల్లి జెడ్పీ హైస్కూల్లో ఎస్‌ఎంసీ చైర్మన్ లెక్కల సన్యాసిరావు జెండా ఆవిష్కరించారు. టెన్త్‌లో మెరిట్ విద్యార్థులకు మాజీ ఎంపీపీ ఎం.అప్పలనాయుడు బహుమతులు అందించారు. సర్పంచ్‌లు శివలంక లక్ష్మి, కె.వరలక్ష్మి పాల్గొన్నారు.
- స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో బి.నాగరాజు జెండాను ఎగురవేశారు.
- పరవాడ బాలికల హైస్కూల్లో కెనరా విద్యాజ్యోతి పథకం కింద టెన్త్‌లో మెరిట్ సాధించిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు కెనరా బ్యాంకు మేనేజర్ నగదు బహుమతులు అందించారు.
- వాడచీపురుపల్లి పాఠశాలలో 2004–05 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు 25 కుర్చీలు, మరణించిన పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు.
- విశాఖ ఫార్మాసిటీ కమర్షియల్ హబ్‌లో ఆర్‌ఈసీ ఈపీఎస్ జీఎం మోహన్‌రావు జెండాను ఆవిష్కరించారు. డీజీఎం హెచ్‌ఆర్ గిరిధరరావు బక్షి, సాంబశివరావు, జగదీష్, రాజు, రాహుల్ పాల్గొన్నారు.
- ఎస్‌ఎన్‌ఎఫ్ ఇండియా పరిశ్రమలో సీఎండీ కుమరేశన్ రాజేంద్రన్ జెండా ఆవిష్కరించారు. ఉద్యోగుల పిల్లలకు ఉపకారవేతనాలు అందించారు.

సబ్బవరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

- డీఎస్‌ఎన్‌ఎల్‌యూలో వీసీ ఆచార్య సూర్యప్రకాశరావు జెండా ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని అందించారు.
- మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ, అధికారులు జెండా ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.
- స్థానిక పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులతో కలిసి సీఐ రామచంద్రరావు జెండాను అవిష్కరించారు.
- స్థానిక ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు పాఠశాల నుంచి సబ్బవరం మూడు రోడ్ల కూడలి వరకూ తిరంగా ర్యాలీ నిర్వహించారు.

అప్పన్న దేవస్థానంలో..

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం కొండదిగువ పరిపాలనా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని దేవస్థానం ఇన్‌చార్జి ఈవో వి.త్రినాథరావు ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవస్థానం డీఈవో రాధ, ఏఈవోలు, సూపరింటెండెంట్‌లు, వేదనాద ఆగమ, సంస్కృతోన్నతపాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



దేవస్థానం పరిపాలనా కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఈవో త్రినాథరావు



పెందుర్తిలో 79 మీటర్ల జాతీయ జెండాను ఊరేగిస్తున్న ఆదర్శ్ కళాశాల విద్యార్థులు



తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకట అప్పారావు



కరకవానిపాలెంలో విద్యార్థులకు కండువాలు అందిస్తున్న మాజీ సర్పంచ్ కరక దేముడు



చినముషిడివాడలో రక్తదాన శిబిరం..



భాష్యం పాఠశాలలో విద్యార్థుల పరేడ్



రవీంద్రభారతిలో విద్యార్థుల విన్యాసాలు



అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వద్ద..



వాడచీపురుపల్లి జెడ్పీ హైస్కూల్‌కు కుర్చీలు వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు



ఎస్‌ఎన్‌ఎఫ్ ఇండియా పరిశ్రమలో ఉద్యోగుల పిల్లలతో సంస్థ సీఎండీ కుమరేశన్ రాజేంద్రన్



డీఎస్‌ఎన్‌ఎల్‌యూలో జెండాను ఆవిష్కరిస్తున్న వీసీ డాక్టర్ సూర్యప్రకాశరావు



మండల పరిషత్ ఆవరణలో మాట్లాడుతున్న ఎంపీపీ బోకం సూర్యకుమారి



సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల తిరంగా ర్యాలీ



గ్రంథాలయం ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న చంద్రకళ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ వేగి



టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్న జేసీబీ ప్రసాద్



సుజాతనగర్‌లో జెండా వందనం చేస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు



పినగాడిలో గాంధీ, అంబేద్కర్ విగ్రహాల వద్ద నివాళుల వైఎస్సార్‌సీపీ నేత జయరామ్



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండా వందనంలో పాల్గొన్న సీఐ సతీష్‌కుమార్, సిబ్బంది

పెందుర్తిలో కుండపోత వాన

32.4 మి.మీ. వర్షపాతం నమోదు



పొలాల్లో చేరిన వర్షపునీరు





జలదిగ్బంధంలో పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి

పెందుర్తి: ఇన్నాళ్లూ దోబూచులాడిన వరుణుడు ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు. శుక్రవారం పెందుర్తిలో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2 తరువాత ప్రారంభమైన చినుకులు కాసేపటికే జడివానగా మారింది. దాదాపు మూడు గంటల పాటు విరామం లేకుండా కురవడంతో 32.4 మిల్లీమీటర్లుగా వర్షపాతం రికార్డయింది. దీంతో పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బీఆర్‌టీఎస్ రహదారిపై నీరు పోయే మార్గాలు లేకపోవడంతో పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి పూర్తిగా జలదిగ్బంధమైంది. నగరానికి వెళ్లే మార్గంలో నీరు భారీగా చేరి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వర్షం పడిన ప్రతిసారీ ఇదే దుస్థితి ఏర్పడుతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆక్షేపిస్తున్నారు. తాజా వర్షంతో వరినాట్లకు ఉపయోగమని రైతులు చెప్తున్నారు. ఇదే స్థాయిలో మరోసారి వర్షం కురిస్తే పూర్తిగా రైతులు పొలంబాట పట్టే అవకాశం ఉంది.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సబ్బవరం: మండలంలోని చిన్నయ్యపాలెం సమీపంలో అనకాపల్లి–ఆనందపురం హైవేను ఆనుకుని బొర్రమ్మగెడ్డ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమయ్యింది. ముళ్ల పొదల్లో పడివున్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు 112కు ఫోన్ చేసి సమాచారం అందించారు. పెందుర్తి పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి సబ్బవరం పరిధి కావడంతో సబ్బవరం పోలీసులకు సమాచారం అందించారు. సీఐ జి.రామచంద్రరావు, ఎస్‌ఐ దివ్య, సిబ్బందితో కలిసి వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తుప్పల్లో పడి ఉన్న మృత దేహాన్ని గుర్తించి వెలికి తీయించారు. శరీరం బాగా ఉబ్బిపోయి దుర్గంధం వెదజల్లుతోంది. సుమారు 40–45 ఏళ్ల వయసున్న మృతుడి శరీరంపై నిక్కరు, బనియన్, చేతికి రాగి కడియం ఉంది. మరణించి నాలుగైదు రోజులై ఉంటుందని సీఐ తెలిపారు. ఒక బిచ్చగాడు వారం రోజుల క్రితం ఈ ప్రాంతంలో సంచరించేవాడని, ప్రస్తుతం కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. మృతుడు ఆ బిచ్చగాడేనన్న అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించినట్లు సీఐ తెలిపారు.



బొర్రమ్మగెడ్డ నుంచి మృతదేహాన్ని వెలికి తీయిస్తున్న సీఐ రామచంద్రరావు, సిబ్బంది

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



మృతదేహం వద్ద సీఐ సతీష్‌కుమార్

పెందుర్తి: భార్యతో గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన పెందుర్తిలో చోటు చేసుకుంది. సీఐ కేవీ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలు.. పెందుర్తి నటరాజ్ థియేటర్ సమీపంలోని నేల బావిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మృతుడు విజయనగరం జిల్లా జామి మండలం మామిడిపల్లికి చెందిన రావురు ప్రసాద్(25)గా గుర్తించినట్లు తెలిపారు. కొన్నాళ్లుగా భార్యతో వివాదాల కారణంగా తల్లితో నివాసం ఉంటున్నాడు. వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్ అయిన ప్రసాద్ మూడు రోజుల క్రితం పని మీద వెళ్తున్నట్లు తల్లికి చెప్పి, తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రసాద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడా? మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు సూచించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా స్త్రీశక్తి–ఉచిత బస్ ప్రయాణం పథకాన్ని పెందుర్తిలో శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్‌లో ప్రయాణం చేశారు. సింహాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ శరత్‌బాబు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ హేమావతి, ఏపీడీవో చిరంజీవిరావు, ఏపీఎం పద్మావతి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారి రాధమ్మలు.. చిట్టిపొట్టి కన్నయ్యలు




రవీంద్రభారతి పాఠశాలలో ఉట్టి సంబరాల్లో పాల్గొన్న చిన్నారులు



భాష్యం పాఠశాలలో జన్మాష్టమి సంబరాలు

పెందుర్తి: పట్టణంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సుజాతనగర్‌లోని రవీంద్రభారతిలో విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉట్టి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జీఎం కె.రమ్య, ప్రిన్సిపాల్ స్వరూప, పాల్గొన్నారు.

- పెందుర్తి భాష్యం పాఠశాల విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో అలరించారు. ఉట్టి సంబరాలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ జీవీ దీపిక, హెచ్‌ఎం ఎం.టెన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.





పురుషోత్తపురంలో ముస్తాబైన వేణుగోపాలస్వామి ఆలయం (ఇన్‌సెట్) వేణుగోపాలస్వామి

పురుషోత్తపురంలో నేడు జన్మాష్టమి వేడుకలు

పురుషోత్తపురంలో కృష్ణాష్టమి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త చందుయాదవ్ తెలిపారు. శనివారం ఉదయం 5.30 నుంచి స్వామి దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. సాయంత్రం ఉట్టి సంబరం అంబరాన్నంటే రీతిలో చేస్తామన్నారు.